RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 08 మంగళవారం సంపుటి : 28 సంచిక : 240

# ఒకే ప్రాంగణంలో మూడు విద్యాలయాలు !!

- ఒక్క ఫ్లోర్ కు రూ.లక్ష అద్దె కడుతున్న ప్రభుత్వం
- ఇన్ని విభాగాలకు అనుమతులు ఎలా ఇచ్చారో?







(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)మండలంలోని దరిమడుగు సమీపంలో గల ఒక విద్యాలయంలో దాదాపు నాలుగు విభాగాలకు సంబంధించిన శిక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. కల్పవృక్షంలా ఒక్క ప్రాంగణం లోనే ఇన్నేసి విద్యాలయాలు ఎలా నిర్వహిస్తున్నారు అనేది అర్థం కాని విషయం. ప్రభుత్వం సాధారణంగా ఒక విద్యాలయానికి ఒక ప్రదేశం చూపించి లేదా భవనం చూపించాక దానికి అనేక రకాలైన వసతులు చూసి,అనుమతులు మంజూరు చేస్తుంది.కానీ ఇక్కడ ఒకే భవనంలో ఒక్కో ఫ్లోర్లో ఒక్కో విద్యాలయం ఏర్పాటు చేయడం అలా మూడు నుండి నాలుగు విద్య సంస్థలు ఈ ప్రాంగణంలో కొనసాగుతుండడం ఆశ్చర్యకరమైన విషయం.దరిమడుగు గ్రామ పరిధిలో ఉన్న గాయత్రి డీఎడ్ కళాశాల ఇలాంటి అద్భుతాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. నిజానికి ఇక్కడ మొదట్లో డిఎడ్ కాలేజీ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత అక్కడే ఓ పాఠశాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఎంపీజే రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఒక ఫ్లోర్లో ఈ పాఠశాల ఉండగా ప్రభుత్వం దీనికి ఏకంగా లక్ష రూపాయల వరకు అద్దెని చెల్లిస్తుంది. ఇది కాక డీపీ ఫౌండేషన్ సొసైటీ

2లో

## బాణాసంచా గోడౌన్ లు తనిఖీ చేసిన డీఎస్పీ



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 07) :పట్టణం లోని బాణాసంచా గోడౌన్లను సోమవారం డిఎస్పి నాగరాజు, సీఐ సుబ్బారావు లు తనిఖీ చేశారు. దీపావళి సమీపిస్తున్న వేళ యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని షాప్ యజమానులకు సూచించారు. జాగ్రత్తలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అన్న క్యాంటీన్ కు ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ రూ. 25 వేలు విరాళం



2లో

# తెలుగు తమ్ముళ్లలో మద్యం చిచ్చు

- ఐదేళ్లు ఎదురు చూసినా దక్కని అదృష్టం
- ఎమ్మెల్యేలపై గుర్రుగా ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు
- కూటమిలో కుంపట్లు పెట్టనున్న మద్యం షాపులు




(అగ్ని నెట్ వర్క్, ప్రకాశం జిల్లా)

అధికార ఎన్డీఏ కూటమిలో మద్యం చిచ్చు రావణ కాష్టం లా రగలనుందా? అధికార తెలుగుదేశం పార్టీ మద్యం విధానంలో సీరియస్ గా ఉంటున్నట్లు కనిపిస్తున్నప్పటికీ స్థానికంగా ఎమ్మెల్యేలు దాన్ని హైజాక్ చేశారా? ప్రకాశం జిల్లా లోని పలు నియోజకవర్గాల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు టార్గెట్లు పెట్టు కొని షాపుల నుండి షేర్లు డిమాండ్ చేస్తున్నారా? ఎన్నికలకు ముందు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటామని చెప్పిన ఎమ్మెల్యేలు, ఇప్పుడు వారిని గేటు బయట ఉండండి అంటూ హుకుం జారీ చేస్తున్నారా? అవును అంటున్నాయి టిడిపి శ్రేణులు.ఇక టిడిపిలో అంతర్గతంగా నాయకులకు, కార్యకర్తలకు మద్యం సిండికేట్లు, షాపులు దూరం పెంచుతుంటే..,జనసేన, బిజెపి కూటమిలోని పార్టీలకు ఏమాత్రం గౌరవం కూడా కనిపించడం లేదు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు మద్యం విధానం ఇష్టా రీతిగా, అధ్వాన్నంగా ఉందని విమర్శలు గుప్పించి, మంచి నాణ్యమైన మధ్యాన్ని అందుబాటులో తెస్తానని అధికారం లోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఆ వైపుగా వడివడిగా అడుగులు వేస్తుంటే..., ఎమ్మెల్యేలు మాత్రం వ్యాపార సామ్రాజ్యాన్ని మా కాళ్ళ కింద ఉంచుకోవాలని పథకాలు రచిస్తున్న వైనం గందరగోళానికి దారితీస్తుంది. ప్రకాశం జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల తీరు, ద్వితీయ శ్రేణి నాయకులకు ఏమాత్రం రుచించడం లేదట. ఎన్నికల్లో ఏదోలా గెలిపించండి మీ రుణం తీర్చుకుంటానంటూ మాటలు చెప్పి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు ఇప్పుడు.. ఏం చేస్తారు రా మీరు? ఐదేళ్లు నా ఇష్ట రీతి అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని కొందరు పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం.ముఖ్యంగా మద్యం వ్యాపారంలో అధికార పార్టీ ఎమ్మెల్యేల హవా ఎక్కువగా కనిపిస్తుంది అని విశ్వసనీయవర్గాల భోగొట్ట.

### టెండర్లు వేయవద్దని హెచ్చరికలు

జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు వారి పరివారం పార్టీ నాయకులకు,ఇతర మద్యం వ్యాపారులకు చాలా స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారని సమాచారం. టెండర్లు వేయొద్దు అలా వేసినా వ్యాపారం చేయడం మీ తరము కాదంటూ హెచ్చరించారని తెలుగు తమ్ముళ్లు వెక్కివెక్కి ఏడుస్తున్నారట.దశాబ్దాల కాలంగా మద్యం వ్యాపారంలో ఓ వెలుగు వెలిగిన కొందరు ఇప్పుడు ఏం చేయాలో తోచక నీళ్లు నములుతున్నట్లు వినికిడి.

### షాపు తగిలినా మాకు అప్పగించాల్సిందే..!

పశ్చిమ ప్రకాశం లోని ఓ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు ఒక అడుగు ముందుకు వేశారు. పార్టీలో రెండవ శ్రేణి నాయకులు లేదా ఇతరులు ఎవరైనా షాప్ టెండర్ ద్వారా దక్కించుకున్నా అది మాకు అప్పగించాల్సిందే, అలా కాదని వ్యాపారం

2లో

# తెలుగు తమ్ముళ్లలో మద్యం చిచ్చు

మొదటి పేజీ తరువాయి

చేస్తే ఎలా చేస్తారో చూస్తామంటూ హెచ్చరించడం గమనించాల్సిన విషయం. దీంతో కొన్ని సంవత్సరాలుగా ఈ వ్యాపారంలో అంట కాగిన వ్యాపార దిగ్గజాలు కూడా ఏమి చేయాలో పాలు పోక మౌనంగా రోజులు లెక్కిస్తున్నట్లు సమాచారం. ఇలాంటితరుణంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అధికార పార్టీ నాయకులకు, ఎమ్మెల్యేలకు తొత్తులుగా వ్యవహరిస్తారా? లేదా ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసి శభాష్ అనిపించుకుంటారా? ముందు ముందు కానీ తెలియదు.

## బార్ల తెరిచిన బెల్ట్ షాపులు..!

ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో మద్యం పరవళ్ళు తొక్కుతుంది. గత ప్రభుత్వంలో బెల్ట్ షాపులు యధేచ్ఛగా సాగినా కాస్త గోప్యత పాటించేవి. ఒక్కో గ్రామంలో గతంలో అయితే మూడు లేదా నాలుగు షాపులు నిర్వహించేవారు. అది కూడా రహస్యంగా అమ్మకాలు సాగేవి. ఇక ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వంలో ఒక్కో గ్రామంలో ఒక్కో బెల్ట్ షాపే ఉండాలి. అది కూడా నాయకులు నిర్దేశించిన ధరల ప్రకారం అమ్మాలి. దీంతో ఆ షాప్ నిర్వహించుకునేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పోటీ పడుతున్నారు. చంద్రబాబు ప్రభుత్వానికి మద్యం వ్యాపారం మరక అంటించడం ఖాయమంటూ కొందరు రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడవకముందే ఆపసోపాలు పడుతున్న కూటమి ప్రభుత్వం, మద్యం విధానం తోటి మరింత దిగజారి పోతుందనేది పార్టీ నాయకులను కలవరపాటుకు గురిచేస్తుంది. మరి ఎమ్మెల్యేలు సంపాదన లక్ష్యంగా మద్యం వ్యాపారాన్ని తమ కాలు కింద పెట్టుకొని ప్రభుత్వాన్ని పలుచన చేస్తారా? లేదా ప్రభుత్వ విధానాలకు తలొగ్గి కాస్త సర్దుకు పోతారా అనేది ముందు ముందు కానీ తెలియదు.

## ఒకే ప్రాంగణంలో మూడు విద్యాలయాలు !!

మొదటి పేజీ తరువాయి

వారి ట్రైనింగ్ సెంటర్, ప్రధానమంత్రి విశ్వకర్మ నైపుణ్య అభివృద్ధి సంస్థ, మదర్ కేర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, ఇలా పుట్టగొడుగుల్లా ఒక ప్రాంగణంలో నిర్వహిస్తుండడం గమనించాల్సిన విషయం. ఇక్కడ చదివే విద్యార్థులకు ఆటస్థలం కానీ ఇతర వస్తువులు కానీ ఎక్కడ చూపించారు ? ఎలా చూపించారు ? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. బహిరంగంగా ఇక్కడి విద్యార్థులు స్నానాలు చేస్తుండడం విశేషం. అధికారులను ప్రలోభాలకు గురిచేసి ఒకే ప్రాంగణంలో ఇన్నేసి శిక్షణ కేంద్రాలు, విద్యాలయాలు నిర్వహించడం ఎంతవరకు సమంజసమని విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఒక మంత్రి సహకారంతో ప్రభుత్వ విద్యా సంస్థ కూడా ఎక్కువ అద్దె చెల్లించి ఇక్కడే నిర్వహించేలా ఒత్తిడి తెచ్చారు అనేది ప్రజల్లో వినిపిస్తున్న విషయం. ఇలా నైపుణ్య శిక్షణ సంస్థలు, ఇతర అనేక కళాశాలలు ఇలా ఇబ్బడి ముబ్బడిగా ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేయడం వెనుక పెద్దల హస్తం ఉందనేది గ్రామాల్లో జరుగుతున్న చర్చ. గతంలో ఆ మంత్రి విద్యాశాఖకు బాధ్యులుగా ఉన్నప్పుడే ఇక్కడ అలాంటి వాటి నిర్వహణకు అనుమతులు వచ్చాయని విద్యాశాఖలో కొందరు అధికారులు చెబుతున్న మాట. మొత్తం మీద ఒక్క ప్రాంగణంలో నాలుగేసి విద్యాలయాలు నిర్వహిస్తూ అప్పనంగా అద్దెలు వసూలు చేసుకుంటూ ఇష్టారీతిగా అక్కడ వ్యవహారాలు జరుపుకోవడం గమనించాల్సిన విషయం. ఇటీవల కాలంలోనే ఈ ప్రాంగణంలో ఒక విద్యార్థిని, యాజమాన్యపు పోకడల తోటి విసుగెత్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు విశ్వసనీయ వర్గాల మాట. మరి జిల్లా విద్యాశాఖ అధికారులు, నైపుణ్య శిక్షణ సంస్థ అధికారులు ఇప్పటికైనా ఈ అద్భుత ప్రాంగణం పై దృష్టి పెడతారా లేదా వేచి చూడాలి.

## అన్న క్యాంటీన్ కు ఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ రూ. 25 వేలు విరాళం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 07):పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి గిద్దలూరు పట్టణంలో నిర్వహించు చున్న అన్న క్యాంటిన్ నిర్వహణకు తమ వంతు సహకారంగాఫాతిమా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఇరవై ఐదు వేల రూపాయలు చెక్కు ద్వారా అందచేశారు. ఫాతిమాస్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు నంద్యాల ఖాసీం బి, నంద్యాల నిర్వాహకులు ఖాసీం వలి, ఖాదర్ వలి, ఖాదర్ బాషా, అసన్, దూదేకుల హుస్సేన్, దూదేకుల బుజ్జి,దూదేకుల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి అలంకరణలో వాసవి మాత



అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 07): పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమవారం వాసవి మాత శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో నేత్రపర్వంగా అలంకరించారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను తిలకించేందుకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో తరలివస్తులడంతో అమ్మవారి శాల ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతోంది. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కార్యదర్శి సూరె సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్ తో పాటు కమిటీ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు. సోమవారం నాటి మహాలక్ష్మి దేవి అలంకరణకు పేరం నారాయణ, పెద్ద సత్యనారాయణ,చిన్న సత్యనారాయణ,వెంకట సుబ్బయ్య,వెంకటేశ్వర్లు,శింగంశెట్టి వెంకట సుబ్బయ్య,గంగిశెట్టి సుబ్బారాయుడు,వెంకట కోటేశ్వరరావు, రాధాకృష్ణ,పెరుమాళ్ళ ప్రకాశరావు,రావిక్రింది కోటేశ్వరరావు (లండన్ కోటి) లు ఉభయ దాతలుగా వ్యవహరించారు.




# చండీ దేవి అలంకరణలో పార్వతి దేవి

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 07) : శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా నెహ్రూ బజార్ సాయిబాబా మందిరం ఆవరణలో వేంచేసి ఉన్నటువంటి శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానము నందు ఐదవ రోజు సోమవారం పరివార దేవతా సమేతంగా పార్వతీ పరమేశ్వరులకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించారు. అమ్మవారికి, చండీ దేవి అలంకారము,సహస్రనామవిధానముగా కుంకుమార్చన, మహా పంచహారతులు, మహా మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి వివిధ పూజా కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు .ఐసీడీఎస్ విశ్రాంత పీడీ యార్లగడ్డ ధనలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాలను ఆలయ అర్చకులు మైలటూరి రవిశంకర్ శర్మ పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

# ఎమ్మెల్యే ముత్తుముల ను కలిసిన ఉయ్యాలవాడ సర్పంచ్ భాస్కర్



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 07) :  పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే  ముత్తుముల అశోక్ రెడ్డి ని ఉయ్యాలవాడ సర్పంచ్ జంపారపు భాస్కర్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ పంచాయతీ లోని పలు అంశాలపై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని  పూలమాల, శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో  గిద్దలూరు మండల టీడీపీ నాయకులు, ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్,ఫీల్డ్ అసిస్టెంట్ కొమ్ము నురి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 07):  కోర్టు సెంటర్ లోని యం ఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్లో ఆదివారం కరాటే చీఫ్,6వ బ్లాక్ బెల్ట్ డాన్ ఎగ్జామినర్ మారం రెడ్డిశ్రీనివాసులు రెడ్డి  ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించగా ఈ పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి అందే నాసరయ్య పాల్గొని విద్యార్థులకు బెల్టులు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వరద బాధితులకు రూ. 3,03,700  విరాళం




అగ్ని న్యూస్,త్రిపురాంతకం (అక్టోబర్ 07): విజయవాడ వరద బాధితుల సహాయార్థం త్రిపురాంతకం మండలం నుండి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కు 3,03,700 రూపాయల విరాళాలు అందించారు. విరాళాలు అందించిన వారిలో మేకల వలరాజు యాదవ్ (త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు 20,000, గణపవరంబి.చిన్న లక్ష్మయ్య 10,000, బండారు రవి 10,000, బి. వెంకట రవణ 5,000,చిన్న యేసయ్య 5,000, నడిగడ్డ, కొల్లి పెద్ద వెంకటనారాయణ రెడ్డి10,000, గాయం వెంకటేశ్వర రెడ్డి 5,000,గాయం తిరుపతిరెడ్డి 5,000,రామ సముద్రం మల్లెల అల్లూరెడ్డి (మాజీ సర్పంచ్) 10,000, సోమేపల్లి పసుపులేటి వెంకట్ 5000నక్కా బాబోజి 5,000,రాచగొర్ల లక్ష్మయ్య 5,000,కాలనీ నాగం శ్రీను 2,000,పాత అన్న సముద్రం, వెన్నం వెంకట నారాయణ 10,000, టి డి పి గ్రామ ప్రజలు 20,000 మేడపి టీడీపీ గ్రామ నాయకులు 59,700, గుట్లపల్లిప్రసాదు2,000, గురునాథం 2,000, శ్రీను2,000, దువ్వలి శివయ్య 5,000, అంకాలయ్య 5,000,బ్రహ్మయ్య (డీలర్) 5,000, రామకృష్ణారెడ్డి 5,000,లక్ష్మీ రెడ్డి 5,000,సి హెచ్ కృష్టయ్య 2,000,పిట్టల శ్రీను 2,000,బ్రహ్మయ్య 2,000, వెల్లంపల్లి కొమ్మెర ఆది 10,000,యద్దనపూడి యిర్మీయా 1,000, గొల్లపల్లి ఓరుగంటి వెంకటయ్య 10,000, ఎండూరివారిపాలెం గ్రామ నాయకులు 50,000, వెంగాయపాలెం పాపారావు (డీలర్) 5,000, ఆర్ సుబ్బయ్య 2,000, రావెల శివయ్య 1,000, ఉమ్మడి వరం రాఘవ (డీలర్) 5,000, ఆంజనేయులు 2,000డి. చిన్న రాఘవులు 2,000, వెంకట నారాయణ 2,000, మిట్టపాలెం ఊట్ల వెంకటేశ్వర్లు (మాజీ సర్పంచ్) 10,000 రూపాయలు అందజేశారు.

# గుక్కెడు నీళ్లు ఇప్పించండి మహాప్రభో



## - జాతీయ రహదారిపై బైఠాయించిన కోటయ్య కాలనీ వాసులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్ 07): పట్టణ శివార్లలో గల వేగినాటి కోటయ్య కాలనీ వాసులు త్రాగునీటి కోసం రోడ్డెక్కారు.రోడ్లపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నెల రోజులుగా నీటి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చి  అధికారం చేపట్టిన తర్వాత  తన సమస్యలను ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని అన్నారు. గతంలో వేగినాటి కోటయ్య కాలనీ కి మంచినీటి ట్యాంకర్ల ను సరఫరా చేసే వారిని కానీ నెల రోజులుగా ట్యాంకర్లు లేవు త్రాగునీరు లేదు వాడుక నీరు లేక ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. అందుకే రోడ్లపై నిరసనను వ్యక్తంచేస్తున్నట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులతో చర్చించారు. సంబంధిత అధికారులతో సంప్రదించారు. ట్యాంకర్ల ను ఏర్పాటు చేయడంతో  కాలనీవాసులు తమ ఆందోళనను విరమించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే   only soft copy

## నూతన సబ్ రిజిస్ట్రార్ గా ఎన్.కృష్ణమోహన్



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 07): గిద్దలూరు నూతన సబ్ రిజిస్ట్రార్ గా ఎన్.కృష్ణమోహన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల బదిలీలో భాగంగా అమ్మనబ్రోలు నుంచి గిద్దలూరు సబ్ రిజిస్ట్రార్ గా రావడం జరిగింది.సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఎన్.కృష్ణమోహన్ కు ఉద్యోగులు శుభాభినందనలు తెలియజేశారు.



## గజలక్ష్మి అలంకారం లో రాజ్యలక్ష్మి అమ్మవారు

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 07): శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి నవరాత్రుల మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఐదవ రోజు గజలక్ష్మి అలంకారంలో శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు అమ్మవారిని నేత్రపర్వంగా అలంకరించారు. ఉత్సవ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

## సర్వేయర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 07): మండలం సర్వేయర్ గా ఆంజనేయులు సోమవారం గిద్దలూరు తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొమరోలులో ఆంజనేయులు సర్వేయర్ గా బాధ్యతలు నిర్వహించారు. బదిలీపై ఆంజనేయులు గిద్దలూరు కు వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు ను తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది శాలువా పూలమాలతో సన్మానించి పరిచయం చేసుకున్నారు.

## వజ్రోత్సవ వేడుకలకు సిద్ధం అవుతున్న పాఠశాల







### కొత్తేరువ కుటుంబం చే మువ్వన్నెల జెండా ఆవిష్కరణ
### విజ్ఞాన పార్క్.. బెంచీలు ...డైనింగ్ హాల్ ఏర్పాటు





అగ్ని న్యూస్,తర్లుపాడు (అక్టోబర్ 07): మండల కేంద్రమైన తర్లుపాడులో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సంధర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ బాబు పాఠశాలలో అక్టోబర్ 27 న వజ్రోత్సవ వేడుక తేదీ ని ఖరారు చేయగా, వేడుకకు కావలసిన ఏర్పాటును అంతే కాకుండా పాఠశాల అభివృద్ధి కూడా ఏర్పాట్లు ముందుకు సాగుతున్నాయి. ఈ ఏర్పాట్లకు కశెట్టి జగన్, గోసు శ్రీనివాసులు ప్రత్యేక సమయాన్ని కేటాయించి విద్యార్థుల ద్వారా విరాళాలు పాఠశాల అభివృద్ధి పనులు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. వజ్రోత్సవ వేడుకలకు పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా ముందుకు వచ్చి ఒక్కో బ్యాచ్ విద్యార్థులు ఒక్కోటి చేయిస్తూ పూర్వ విద్యార్థి పారిశ్రామిక వేత్త ఉడుముల లక్ష్మి నారాయణ రెడ్డి బాలికలకు పాఠశాలలో డైనింగ్ హల్ ఏర్పాటు కు ముందుకు వచ్చారు. 1988-1989 బ్యాచ్ విద్యార్థులు బాలుర డైనింగ్ హల్ ఏర్పాటు కు తోడ్పడగా,1996-1997 బ్యాచ్ విద్యార్థులు విజ్ఞాన పార్కును,1986-1987,1992-1993,2001-2002,2002-2003 విద్యార్థులు బెంచీలను ఏర్పాటు చేయగా, వివిధ బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆర్థిక రూపేణ పాఠశాలకు తమ వంతుగా సహాయం చేస్తూ ముందుకు వస్తున్నారు. పాఠశాలలో భారత దేశ త్రివర్ణ పతాకాన్ని కొత్తేరువ కాశిరెడ్డి, కొత్తేరువ పద్మజ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసి ప్రకాశం జిల్లాలో ఎక్కడ ఇలాంటి త్రివర్ణ పతాకం లేదు గగన తలంలో జెండా రెప రెప లాడుతూ రైలు రోడ్డు మార్గం లో వెళ్లే ప్రజలను ఆకట్టుకునేల ఉంది. అంతే కాకుండా స్కూల్ లో ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ రాజారామ్ రెడ్డి, పూర్వ విద్యార్థులు గ్రామం లో కరపత్రాలు పంచుతూ గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ముందుకు నడుస్తున్నారు. పూర్వ విద్యార్థులు స్పందించి మహోన్నత మైన కార్యక్రమానికి విశేష స్పందన రావడం తో వజ్రోత్సవ వేడుకలకు సహకరిస్తున్న గ్రామ ప్రజలను, పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.


అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# తిరుమలలో గరుడ సేవ ఏర్పాట్లపై సమీక్ష



(అగ్ని ప్రతినిధి,తిరుపతి)తిరుమల లో గరుడ సేవకు 3.5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనాలున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం అని తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు తెలిపారు. రాత్రి 9 నుంచి 9వ తేదీ ఉదయం 6 వరకు ఘాట్ రోడ్డులో ద్విచక్ర వాహనాలు, టాక్సీలకు అనుమతి నిషేధం విధించినట్లు పేర్కొన్నారు.తిరుమలలో 8 వేల వాహనాలు పార్కింగ్ చేసుకునే వెసులుబాటు ఉంది అన్నారు.సామాజిక మాధ్యమాల్లో తిరుమల పైతప్పుడు వార్తలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విధులు వదిలేసి పేకాట ఆడుతున్న పోలీసులు



(అగ్ని ప్రతినిధి,విజయవాడ)దుర్గ గుడిలో విధులు నిర్వహించడానికి వచ్చిన సీఐ లు పేకాట ఆడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వీడియోస్ హల్ చల్ చేస్తున్నాయి. విజయవాడ టూ టౌన్ సిఐ కొండలరావు, పెనుగొండ సీఐ రాయుడు, మరో ఇద్దరు సీఐ లు ఈ వ్యవహారంలో ఉన్నారు. ఈ ఘటన పై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నారని సమాచారం.



# స్కంద మాత అలంకరణలో భ్రమరాంబ దేవి







(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం లో దసరా శరన్నవ రాత్రి ఉత్సవములు వైభవంగా జరుగుతున్నాయి. శైలంలో 5 వ రోజు స్కందమాత అలంకారంలో భ్రమరాంబ దేవి భక్తులకు దర్శనమిచ్చారు.శేష వాహనంపై ఆశీనులైన శ్రీస్వామి,అమ్మవారు పూజలు అందుకున్నారు.క్షేత్ర పురవీధుల్లో ఆది దంపతుల గ్రామోత్సవంకన్నుల పండువగా జరిగింది.

# ప్రధాని నరేంద్ర మోడీ తో సీఎం చంద్రబాబు భేటీ



(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)ప్రధాని నరేంద్ర మోడీ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు.పోలవరం అంచనాలకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఏపీలో పరిణామాలను ప్రధానికి వివరించాఆర్థికంగా కేంద్రం ఆపన్న హస్తం అందించినందుకు, భరోసా ఇచ్చినందుకు ధన్యవాదాలు అంటూ చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. అమరావతికి మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరు పాటించాల్సిందే

- శాసనసభ్యులు దామచర్ల జనార్దన్



అగ్ని న్యూస్,ఒంగోలు (అక్టోబర్ 07) : ఒంగోలు నగరంలో ట్రాఫిక్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ఆర్ అండ్ బీ సిబ్బంది తో కలిసి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పలు రద్దీ ప్రాంతాల్లో పర్యటించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు వున్న ప్రాంతాలు కర్నూల్ రోడ్డు, సుందరయ్య భవన్ రోడ్డు, అంజయ్య రోడ్డు, ముంగమూరు రోడ్డు జంక్షన్ లలో పర్యటించి ట్రాఫిక్ కు ఇబ్బందులు గుర్తించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా వుండేది,ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలి అని సూచించారు. డాక్టర్స్, వ్యాపారస్తులు, తోపుడు బండ్లు నడుపుకునే జీవించే వారికి ఏటువంటి ఇబ్బంది లేకుండా నేను చూసుకుంటామని వారికి హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, ఆర్ అండ్ బీ ఎస్ఈ దేవానందం, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాల పుట్ట..ఆ ఎయిడెడ్ పాఠశాల



అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 07) : పట్టణంలోని శివ సాయి ఎయిడెడ్ పాఠశాల అంతా అక్రమాల పుట్ట అని అధికారులు నిర్ధారించారు. పాఠశాల అక్రమాల పై, బోగస్ హాజరు, ఉపాధ్యాయులు బడికి రాకుండా జీతాలు పొందడం వంటి అంశాలపై సాయిరాం అనే నిరుద్యోగి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మార్కాపురం డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వరరావు విచారణ చేపట్టారు. బోగస్ రోల్ ను మెయింటెయిన్ చేస్తున్నట్లు, కరస్పాండెంట్ కూతురు నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగం చేస్తున్నట్లు గుర్తించారు.కరస్పాండెంట్ కొడుకు సెలవుల్లో ఉండి,ఇక్కడ జీతాలు తీసుకున్నట్లు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా పని చేయడమే కాకుండా ఈ పాఠశాల కరస్పాండెంట్ రికార్డులను తారుమారు చేసినట్లుడిప్యూటీ డీఈవో ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారని సదరు నిరుద్యోగి సాయిరాం తెలిపారు. ఈ నివేదిక పై డీఈఓ కార్యాలయం స్పందించక పోవడం తో,జాయింట్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జెసి ఈ తతంగం పై పూర్తి నివేదిక ను విద్య శాఖ కమిషనర్ కి పంపించి చర్యలు కి ఆదేశించడం జరిగిందని సాయి పేర్కొన్నారు.పాఠశాల కరస్పాండెంట్ ఈ రిపోర్ట్ ను సవాలు చేస్తూ అడిగిన మరొక విచారణను కొట్టి వేయడం జరిగిందని సాయి తెలిపారు.



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ


Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)